**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.30.08.2018.**

**<u>అదనపు కట్నం కోసం భార్యను వేధించిన కేసులో నిందితుడికి 2 సం॥ల జైలు శిక్ష</u>**

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం నెం.793/2011 సెక్షన్ 498 (ఏ) ఐ.పి.సి.** కేసులో నిందితుడైన విజయవాడ భవానీపురం, హరిజనవాడకు చెందిన కోలంటి ప్రకాశరావు (35)పై ది.30.08.2018న 2వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం రుజువైనందున నిందితుడికి 2 సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ.200/-ల జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి విజయవాడ భవానీపురం, హరిజనవాడకు చెందిన కోలంటి ప్రకాశరావుపై అతని భార్య అయినటువంటి మేరి అనే మహిళ తనను పుట్టింటి వారి వద్ద నుండి అదనపు కట్నం తేవాలని తరచూ మానసికంగా మరియు శారీరకంగా వేధింపులకు గురి చేయడమే కాకుండా ఇంట్లో పోషణకు డబ్బులు కూడా ఇవ్వడం లేదని భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో ది.9.11.11న ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ ఫిర్యాదుపై కేసు నమోదు చేసిన భవానీపురం పోలీసులు దర్యాప్తులో భాగంగా నిందితుడిని అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ప్రాషిక్యూషన్ తరపున న్యాయ స్థానంలో ఏపిపి శ్రీమతి ఆర్.గీత గారు వాదించగా, నిందితుడైన కోలంటి ప్రకాశరావుపై నేరం రుజువు కావడంతో అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ జడ్జి శ్రీమతి జి.రాజేశ్వరి గారు ది.30.8.18న నిందితుడికి 2 సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ.200/-ల జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

---xx---